
ఫాంహౌజ్‌లోనే ఉన్నా గజ్వేల్‌కు రాని కేసీఆర్

సారు రారు.. పట్టించుకోరు!



● ఎన్నికల ప్రచారానికీ రాలే ● సీఎంగా ఉండగా కూడా అంతే..!

● పార్లమెంట్ ఎన్నికల్లోనూ వెంట నిలిచిన గజ్వేల్ ప్రజానీకం
● నాడు నిధుల వరద.. నేడు పెండింగ్ పనులు ఎక్కడివి అక్కడే
● నియోజకవర్గంలో పర్యటించాలని కోరుకుంటున్న ప్రజలు



గజ్వేల్, జూన్ 28: గజ్వేల్ ప్రజలు నమ్మకంతో ఓటేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని భావించారు. బీజేపీని నుంచి ఈటల రాజేందర్ పోటీచేసినా ఆయనను కాదని కేసీఆర్‌తోనే నడిచారు. అసెంబ్లీ ఎన్నికలతో సరిపెట్టక పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఆయన ప్రచారం చేయకపోయినా ఆ పార్టీ అభ్యర్థికి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని కట్టబెట్టారు. అయినప్పటికీ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, శాసనసభా పక్ష నేతగా ఉన్న కేసీఆర్ స్థానిక సమస్యలనూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా గజ్వేల్‌లో గతంలో చేపట్టిన పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన గజ్వేల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సమస్యలు తాండవిస్తున్నాయి. ఎక్కడా లేని విధంగా కేసీఆర్ వెంట నడిచిన జనానికి కనీసం ముఖం చూపెట్టడం లేదనే ఆరోపణలు ప్రతిపక్షాల నుంచి వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని ఆయన ఫాంహౌజ్‌లోనే ఉంటున్న కేసీఆర్ కనీసం అధికారులతో నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్షలు చేయడం లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.



గజ్వేల్ రైల్వేస్టేషన్

ఆరునెలల క్రితం వీఐపీ నియోజకవర్గం..

ఆరు నెలల క్రితం వరకు గజ్వేల్ నియోజకవర్గంలో ఏ పని అయినా క్షణాల్లో జరిగిపోయేది. అభివృద్ధి నిధుల వరద పారేది. ఏ రాజకీయ నాయకుడి నోటి నుంచైనా... ఆ నియోజకవర్గం పేరు మారుమోగేది. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తారుమారైంది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ బిజీగా ఉండడంతో జిల్లా మంత్రిగా ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావు సారథ్యంలో, గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్ ఇలా అధికార యంత్రాంగం అంతా గజ్వేల్ నియోజకవర్గంపై దృష్టి పెట్టేవారు. ప్రస్తుతం ఏ అధికారీ నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపానపోవడం లేదు. ప్రజాసమస్యలు గాలికి వదిలేసినట్లుగా మారింది. అధికార పార్టీకి చెందిన నాయకులకు ప్రొటోకాల్ లేకపోవడం, గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ అందుబాటులో లేకపోవడం, ప్రజాప్రతినిధులంతా ప్రధాన ప్రతిపక్షానికి చెందినవారే కావడంతో నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. అటు అధికారులు పౌర సేవలను అందించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటే, ఇటు ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

నెలకోసారి వస్తానన్న హామీ ఏమాయే?

గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ గతంలో ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు అందుబాటులో రాలేదన్న అపవాదును మూటగట్టుకున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా "ఈ సారి గెలిస్తే నెలకోసారి గజ్వేల్‌కు వస్తా" అని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని కోల్పోవడంతో గజ్వేల్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఆర్టీసీ బస్టాండ్లు, ఫంక్షన్‌హాల్స్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డు, ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిని ప్రారంభించినా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. పునరావాస కాలనీల ప్రజలకు ఉపాధి దక్కపోగా, ఆయా కాలనీల్లో పనులు, పరిహారం, ఇతరత్రా అన్ని నిలిచిపోయాయి. ఇక అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోవడంతో పాటు ఇటీవల మంజూరైన ఎస్‌డీఎఫ్ పనులు రద్దయ్యాయి. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక కమ్యూనిటీహాల్స్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ రద్దు కావడం, టీఎస్ఐఐసీలో పరిశ్రమలు, ఆయా మండలాల్లో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, రోడ్లు, ఆయా భవనాలు ఇలా అన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే గజ్వేల్ డివిజన్‌కు చెందిన ఓ ప్రభుత్వ ఇంజనీర్ వారానికి ఒకటి, రెండు సార్లు వస్తున్నాం. పెద్దగా పనులు లేవు... ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో సీఎం నియోజకవర్గం కావడంతో ప్రతి రోజు వెళ్లాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఓ కాంట్రాక్టర్‌తో బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వ ఇంజనీర్ మాట్లాడిన మాటలు గజ్వేల్‌లో పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఇప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్‌కు వచ్చి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించాలని, కార్యకర్తలను కలసి ఉత్సాహం నింపాలని అటు ప్రజలు, ఇటు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

మల్లన్న ఆలయ ధర్మకర్తల మండలికి

భారీగా దరఖాస్తులు

● సెంచరీ దాటిన ఆశావహులు?!
● 14మందికే దక్కనున్న చోటు
● డోలాయమానంలో కాంగ్రెస్ శ్రేణులు



చేర్యాల, జూన్ 28 : ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయశాఖ ఈనెల 7న నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో దరఖాస్తు గడువు ఇటీవల ముగిసింది. హైదరాబాద్ దేవాదాయశాఖ కమిషనర్, మెదక్, సంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంతో పాటు కొమురవెల్లి మల్లన్న ఆలయంలో దరఖాస్తులను స్వీకరించారు. మల్లన్న ఆలయంలోనే 55కి పైగా మంది దరఖాస్తు చేసుకున్న క్రమంలో ఆయా కార్యాలయాల్లోనూ భారీగా దరఖాస్తులు రావడంతో ఆశావహుల సంఖ్య సెంచరీ దాటిందని అధికారులుచెబుతున్నారు. గతంలో పలుమార్లు పునరుద్ధరణ కమిటీ, ఉత్సవ కమిటీకి పరిమితం కావడంతో ఆశావహుల సంఖ్య అంతగా ఉండేది కాదు. చానాళ్ల తర్వాత ప్రస్తుతం రెగ్యులర్ కమిటీ నియామకం చేపడుతున్నారు. అందులో కేవలం 14మందికే చోటు కల్పించనున్నప్పటికీ భారీగానే దరఖాస్తులు రావడంతో ఎవరికి అవకాశం దక్కుతుందోనన్న ఉత్కంఠ నెలకొన్నది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పార్టీ నేత అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, బీసీ, రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అనుయాయులు చైర్మన్‌తో పాటు సభ్యులుగా ఉండడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. మల్లన్న గొల్ల, కురుమల ఆరాధ్యదైవమైన నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఆయా సామాజికవర్గాలకు చైర్మన్ పదవి కేటాయించింది. అలాగే రెడ్డిసామాజిక వర్గానికి కూడా అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఇటీవల గడువు పూర్తయిన పునరుద్ధరణ కమిటీ చైర్మన్‌గా రెడ్డి సామాజి కవర్గానికి ప్రాతినిధ్యం కల్పించింది. ఈక్రమంలో తమ తమ గాడ్‌ఫాదర్‌లతో ఎవరికి వారుగా తమ తమ సామాజికవర్గాలకే చైర్మన్ పదవి కట్టబెట్టాలని ముమ్మర ప్రయత్నాలతో ఒత్తిడి తీసుకువస్తున్నారు. 100మందికి పైగా గల ఆశావహుల దరఖాస్తుల వడబోతల అనంతరం దేవాదాయశాఖకు ప్రతిపాదించినప్పటికీ జీవో వెలువడేంత వరకు రాత్రికి రాత్రే మార్పులు చేస్తున్న క్రమంలో ఈసారి ఏ సామాజిక వర్గానికి చైర్మన్ కట్టబెట్టనున్నారనేది చర్చనీయాంశంగా మారింది. పాలకమండలిలో ఎవరికి ప్రాధాన్యత కల్పిస్తారని ఇటు కాంగ్రెస్ శ్రేణులు డోలాయమానంలో పడిపోగా, అటు మల్లన్న భక్తులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఆయా పరిణామాల నేపథ్యంలో మల్లన్న సేవాభాగ్యం ఎవరికి దక్కనుందో మరికొద్దిరోజులు వేచిచూడాల్సిందే.

మల్లన్న ఆలయానికి రూ.84.51లక్షల ఆదాయం

● ప్రశాంతంగా సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం
● తలనీలాలు, కొబ్బరికాయల విక్రయం తదితరాల వాయిదా

7లో

టెన్త్ సప్లమెంటరీలో 91.26 శాతం ఉత్తీర్ణత

సిద్దిపేట క్రైం, జూన్ 28 : సిద్దిపేట జిల్లాలో శుక్రవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 91.26 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా మొత్తంలో 183 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు రాయగా 167 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 105 మంది బాలురులు పరీక్ష రాయగా 92 మంది (87.62శాతం) ఉత్తీర్ణత సాధించారు. 78 మంది బాలికలు పరీక్ష రాయగా 75 మంది (96.15 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
MSME శాఖ (20777), బ్రిడ్జ్ రోడ్ క్రింద శివానగర్, వరంగల్-506002
ఫోన్‌నం.0870-2424709,2424705,2424707

A/c.No's. 39443571427 / 41514349351 / 62488951244

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయ)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు8(1) క్రింద
(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, MSME శాఖ, (20777), బ్రిడ్జి క్రింద రోడ్, శివానగర్ శాఖ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఇందులో తెలిపిన మొత్తం 19.03.2024 నాటికి రూ. 4,58,81,388/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) మరియు 20.03.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీ & దానిపై ఖర్చులను తిరిగి చెల్లించవలెనని రుణగ్రహీత: మెస్సర్స్ మహాలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్, భాగస్వామ్య సంస్థ ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ పార్ట్‌నర్లు 1) శ్రీమతి దిద్దిగం గిరిజ, భర్త శ్రీ డి.శ్రీనివాస్, 2) శ్రీ క్యాన రమేష్, తండ్రి శ్రీ రాజశేఖరం మరియు 3) శ్రీమతి లావుడ్య విజయ, భర్త వీరన్న, డి.నం.1-109, సర్వే నెం.241/1, జిల్లెలగడ్డ గ్రామం, హుస్నాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా, హైదరాబాద్ -505466 మరియు హామీదారులు: 1) శ్రీ అక్కునపల్లి రాజయ్య, తండ్రి రాజమౌళి, ఇ.నం.4-51/8, నాగారం, సైదాపూర్, కరీంనగర్ జిల్లా -505472. 2. శ్రీమతి దిద్దిగం గిరిజ, భర్త శ్రీనివాస్, ఇ.నం. 1-48, మీర్జాపూర్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా -505466. 3. శ్రీ గన్నారపు రమణ, తండ్రి లక్ష్మీనారాయణ, ఇ.నం.9-180, హుజూరాబాద్, వరంగల్ రోడ్, కరీంనగర్ జిల్లా -505468, 4. శ్రీమతి గోగుల రాధిక, భర్త రాజేందర్, ఇ.నం. 11-40/1/2, అక్కన్నపేట్ రోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా - 505467. 5. శ్రీమతి గౌరిశెట్టి విజయలక్ష్మి, భర్త లక్ష్మయ్య, ఇ.నం.10-93, మెయిన్ రోడ్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా -505467. 6. శ్రీ లావుడ్య వీరన్న నాయక్, తండ్రి లచ్చునాయక్, ఇ.నం.1-2-/3, జిల్లెలగడ్డ, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా -505467. 7. శ్రీమతి లావుడ్య విజయ, భర్త వీరన్న నాయక్, ఇ.నం.1-29/3, జిల్లెలగడ్డ హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా -505467. 8. శ్రీమతి పొనగంటి లీలావతి, భర్త లింగారావు, ఇ.నం. 11-33/5/ఏం, రావూస్ కాలనీ, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా-505467. 9. కుమారి పుల్ల సుప్రియ, తండ్రి సదానందం, ఇ.నం.5-35, ఎస్సీ కాలనీ, హసన్‌పర్తి, చింతగట్టు, హన్మకొండ జిల్లా-506015. 10. శ్రీనివాస్ ఆయిల్ మిల్ , హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా-505466. పూర్వం ప్రాతినిధ్యం వహించు దీని యజమాని (స్వర్గీయ) శ్రీ క్యాన రాజశేఖరం ప్రాతినిధ్యం వహించు అతని కుమారుడు శ్రీ కె.రమేష్, 11. శ్రీమతి సంద్రు నీరోష, భర్త నాగేందర్, ఇ.నం.4-13, గండినగర్, హసన్‌పర్తి, హన్మకొండ జిల్లా-506371.12. శ్రీ తేర్ల లక్ష్మణ్, తండ్రి వీరమల్లు, ఇ.నం.12-25, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా-505467. 13. శ్రీ తాటికొండ శ్రీనివాస్, తండ్రి వెంకటేశం, ఫ్లాట్ నం.2, ఇ.నం.2-8-85/1/బి, డి.ఎం.ఆర్.నిలయం, ముఖరాంపురా, శివాజీనగర్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా -505001.14.శ్రీమతి తాటిపల్లి కరుణ, భర్త వీరేశం, ఇ.నం.5-96, బొమ్మనపల్లి, సైదాపూర్, కరీంనగర్ జిల్లా-505472. 15. శ్రీ తాటిపల్లి వెంకటేశ్వర్లు, తండ్రి మల్లయ్య, ఇ.నం. 3-8-118, రెడ్డి కాలనీ, హన్మకొండ జిల్లా-506001. 16.శ్రీ యంసని భాస్కర్, తండ్రి కుమార్, ఇ.నం.5-147, బొమ్మనపల్లి, చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా-505472. 17.శ్రీ యంసని కిరణ్, తండ్రి భాస్కర్, ఇ.నం. 5-147, బొమ్మనపల్లి, చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా -505472.18. శ్రీ క్యాన రమేష్, కుమారుడు మరియు శ్రీ క్యాన రాజశేఖరం యొక్క న్యాయవారసుడు, యజమాని : శ్రీనివాస ఆయిల్ మిల్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా-505466 మరియు శ్రీ క్యాన రమేష్, కుమారుడు మరియు స్వర్గీయ క్యాన రాజశేఖరం న్యాయవారసుడు, ఇ.నం.11-17, మెయిన్ రోడ్, హుస్నాబాద్ గ్రామం& మండలం, కరీంనగర్ జిల్లా. 19.శ్రీమతి క్యాన విజయ, భార్య మరియు స్వర్గీయ క్యాన రాజశేఖరం యొక్క న్యాయ వారసురాలు ఇ.నం.11-17, మెయిన్ రోడ్, హుస్నాబాద్ గ్రామం& మండలం, కరీంనగర్ జిల్లా. 20. శ్రీ క్యాన శ్రీనివాస్, కుమారుడు మరియు స్వర్గీయ క్యాన రాజశేఖరం యొక్క న్యాయవారసుడు ఇ.నం.11-17, మెయిన్ రోడ్, హుస్నాబాద్ గ్రామం& మండలం, కరీంనగర్ జిల్లా. 21. శ్రీమతి గంప పద్మ, కూతురు మరియు స్వర్గీయ క్యాన రాజశేఖరం యొక్క న్యాయవారసురాలు, భర్త శ్రీరాంప్రసాద్ ఇ.నం.11-17, మెయిన్ రోడ్, హుస్నాబాద్ గ్రామం & మండలం, కరీంనగర్ జిల్లా వారిని కోరుతూ 21.03.2024 తేదీ గల డిమాండ్ ప్రకటనను జారీ చేశారు. సదరు నోటీసులు చేరకుండానే / గుర్తించకుండానే తిరిగి వచ్చిందని, అవి "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్" మరియు "ప్రభాత వెలుగు" లో 25.04.2024న అదే ప్రచురింపబడినది.
రుణగ్రహీత డిమాండ్ ప్రకటనలో తెలిపిన సదరు మొత్తం రూ.39,00,000/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షలు మాత్రమే) చెల్లించారు. కానీ మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్సులోని రూలు8 (1) తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 28 జూన్ 2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
ఆస్తితో ఎట్టి వ్యవహారాలూ జరుపరాదనీ, సదరు ఆస్తితో జరిపే ఎట్టి వ్యవహారమైన 23.06.2024 నాటికి రూ. 4,46,06,510/- (రూపాయలు నాలుగు కోట్ల నలభై ఆరు లక్షల ఆరువేల ఐదు వందల పది మాత్రమే) మరియు 24.06.2024 నుండి వడ్డీ బకాయి + దానిపై ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, MSME శాఖ (20777), బ్రిడ్జ్ రోడ్ క్రింద శివానగర్ శాఖ చార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీత/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకం హెచ్చరించబడుచున్నారు.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీత/ హామీదారులకు సమయం ఉన్నందున SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరబడుతున్నారు.

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరణ

1). ఎస్ఆర్ఓ. భీమదేవరపల్లి వద్ద నమోదిత విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.1739/2016, తేది: 26.09. 2016 ప్రకారం దీని మేనేజింగ్ పార్ట్‌నర్లు 1) శ్రీమతి దిద్దిగం గిరిజ, భర్త శ్రీ డి.శ్రీనివాస్, 2) శ్రీ క్యాన రమేష్, తండ్రి శ్రీ రాజశేఖరం మరియు 3) శ్రీమతి లావుడ్య విజయ, భర్త వీరన్న ద్వారా ప్రాతినిధ్యం వహించు నం.554 ఆఫ్ 2016 గల నమోదిత సంస్థ జిల్లెలగూడ గ్రామం వద్ద గల మెస్సర్స్ మహాలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ పేరున గల కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండలం, జిల్లెలగూడ గ్రామ పంచాయతీలోగల ఆఫీస్ బ్లాక్ (ఆర్‌సిసి) 1384 చ.అడుగుల యొక్క ప్లింత్ ఏరియా మరియు 140.00 చ.అడుగులు. వే బ్రిడ్జ్ రూమ్ యొక్క ప్లింత్ ఏరియా, 525.00చ.అడుగులు. నీటి సంపు యొక్క ప్లింత్ ఏరియా (ఏసీ షీట్స్) 5160 చ.అ. సెక్యూరిటీ రూమ్ యొక్క ప్లింత్ ఏరియా (ఏసీ షీట్) (ఏసీ షీట్స్ 233.16 చ.అడుగులు., డి.జి. రూమ్‌ల యొక్క ప్లింత్ ఏరియా, లేబర్ రూమ్‌లు (ఏసీ షీట్స్) యొక్క ప్లింత్ ఏరియా 1920.00 చ.అడుగులు, బ్లోయర్ రూమ్ (ఏసీ షీట్స్) 1171.70 చ.అడుగుల ప్లింత్ ఏరియా, 39000.00 చ.అడుగుల ద్వారా కవర్ చేయబడిన, తదనుగుణంగా నిర్మించిన ఏసీ టిన్ షీట్ రా- కాటన్ - ఓపెన్ షెడ్, 13,257.00చ.అడుగుల కాటన్ జిన్నింగ్ & బాలె ప్రెస్ షెడ్ (ఏసీ షీట్స్) యొక్క ప్లింత్ ఏరియాలో ఎ.4.15 గుంటలు లేదా 17,704.41 చ.మీటర్లు లేదా 21175.00 చ.గజాల విస్తీర్ణంకు ఉమ్మాపూర్ రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం.241/1లో ఇ.నం.1-109 గల ఆర్‌సిసి & జింక్ షీట్స్ పైకప్పు కలిగిన నిర్మాణం యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీమతి నాగముల్ల ఝాన్సీలక్ష్మి మరియు 3 ఇతరుల భూమి, పశ్చిమం: శ్రీమతి నాగముల్ల ఝాన్సీలక్ష్మి మరియు 3 ఇతరుల భూమి, ఉత్తరం: 100అ.వెడల్పు రోడ్, దక్షిణం: శ్రీమతి నాగముల్ల ఝాన్సీలక్ష్మి మరియు 3 ఇతరుల భూమి.

2).విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ 765/2005, తేది:13.05.2005 ప్రకారంగా నమోదైన శ్రీమతి దిద్దిగం గిరిజ, భర్త శ్రీ శ్రీనివాస్‌కు చెందిన కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామం వద్దగల ఇ.నం.10-353 సమీపాన సర్వే నం.57/ఏ లో 83.61 చ.మీటర్లు లేదా 100.00 చ.గజాల విస్తీర్ణ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీ దొంగల వెంకట్ రాజం ఖాళీ స్థలం, పశ్చిమం: పిడబ్ల్యూడి రోడ్, ఉత్తరం: శ్రీ అంచూర్ వెంకట్ రాజం ఇల్లు, దక్షిణం: శ్రీ గంప రాజమౌళి ఖాళీ స్థలం.

3). విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.347/2018, తేది: 14.02.2018 ప్రకారం నమోదైన శ్రీ లావుడ్య వీరన్న, తండ్రి శ్రీ లచ్చునాయక్‌కు చెందిన సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ గ్రామం & మండలం వద్దగల ఇ.నం.11-87 సమీపాన సర్వే నం.201లో 255.91చ.మీటర్లు లేదా 306.11 చ.గజాల విస్తీర్ణ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: బొల్లెటి శంకరయ్య ఖాళీ ప్రదేశం, పశ్చిమం: 10 అడుగుల రోడ్, ఉత్తరం: బొల్లెటి శంకరయ్య ప్లాట్, దక్షిణం: ఇతరుల ప్లాట్.

4). విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.683/2018, తేది: 24.03.2018 ప్రకారం నమోదైన శ్రీ లావుడ్య విజయ భర్త లావుడ్య వీరన్నకు చెందిన సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ గ్రామం & మండలం వద్దగల ఇ.నం.10-58/ఏ సమీపాన సర్వే నం.233లో 366.92 చ.మీటర్లు లేదా 438.88 చ.గజాల విస్తీర్ణ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల రోడ్, పశ్చిమం: శ్రీ కాగిత రాజిరెడ్డి ప్లాట్, ఉత్తరం: 10 అడుగుల రోడ్, దక్షిణం: శ్రీమతి తోడుపొనూరి వసంత & ఇతరుల ప్లాట్.(కొలతలు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు: 86'x 50' (కొలతలు ఉత్తరం నుండి దక్షిణం: పశ్చిమం :72'x 50')

5). విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.360/2018, తేది: 15.02.2018 ప్రకారం నమోదైన శ్రీ లావుడ్య విజయ భర్త లావుడ్య వీరన్నకు చెందిన సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ గ్రామం & మండలం వద్దగల ఇ.నం.17-4/8 సమీపాన సర్వే నం.124/బి లో 1820.8 చ.మీటర్లు లేదా 2178.00 చ.గజాల విస్తీర్ణ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీ లావుడ్య దాసు మరియు శ్రీ కె.బద్రు నాయక్ యొక్క ప్లాట్. పశ్చిమం: శ్రీ భూక్య తిరుపతి మరియు ఇతరుల ప్లాట్. ఉత్తరం:15 అడుగుల రోడ్, దక్షిణం: శ్రీ మల్లారెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, (కొలతలు 103'x190'.3")

6). తేది:27.01.1987 కరీంనగర్ వద్ద సబార్డినేట్ జడ్జ్ యొక్క ఓ.ఎస్.నం.97/1985లో తుది తీర్పు ప్రకారంగా శ్రీ క్యాన రాజశేఖరం (స్వర్గీయ)కు చెందిన కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ గ్రామం & మండలం వద్దగల సర్వేనెం.లు.233/ఏ మరియు 224/ఏ యొక్క దక్షిణ భాగంలో ఎ.0.38 గుంటల విస్తీర్ణ శ్రీనివాస ఆయిల్ మిల్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: పబ్లిక్ వే, పశ్చిమం: శ్రీ బి.లక్ష్మీకాంతారావు ఇల్లు, ఉత్తరం: శ్రీ అవునుల శీనయ్య ఇల్లు, దక్షిణం: తాడ కిష్టారెడ్డి ఇల్లు.


7).విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.3850/2012, తేది:24.11.2012 ప్రకారం నమోదైన శ్రీ యంసని భాస్కర్, తండ్రి శ్రీ లచ్చయ్యకు చెందిన కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ గ్రామం మరియు మండలం వద్దగల సర్వే నెం.21/ఏ లో 177.40 చ.మీటర్లు లేదా 213.33 చ.గజాల విస్తీర్ణం నం.16-101/1 గల భవనం యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీ సంపతి రాజిరెడ్డి భూమి, పశ్చిమం: 80 అడుగుల నాగారం రోడ్, ఉత్తరం: శ్రీ సంపతి రాజిరెడ్డి భూమి, దక్షిణం: శ్రీ బాదుకొల్లు సురేందర్ రెడ్డి భూమి.

తేది : 28.06.2024
ప్రదేశం : వరంగల్

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
MSME శాఖ (20777) శివానగర్, వరంగల్

షీకు అండగా టీమ్స్

● బయటకెళ్తే పోకిరీల వేధింపులు
● తాటతీస్తున్న బృందాలు
● జిల్లాలో 32 హాట్‌స్పాట్ల గుర్తింపు
● ఈ ఏడాది 251 మంది పోకిరీలకు కౌన్సెలింగ్, ఈ-పెట్టీ కేసులు నమోదు
● 121 మందికి రూ. 24వేలకు పైగా జరిమానా
● బస్టాండ్, కోమటిచెరువు, ఆలయాలు పలు కళాశాలల వద్ద గట్టి నిఘా
● పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు



సిద్దిపేట టౌన్, జూన్ 28 : సరదాగా కుటుంబసభ్యులతో కలిసి కాసేపు గడుపుదామనుకుంటే ఆకతాయిల బెడద భయపెడుతోంది. ముఖ్యంగా సిద్దిపేటలోని కోమటిచెరువు మినీ ట్యాంక్ బండ్ చూసేందుకు స్నేహితులతో కలిసి వచ్చిన యువతులు ఈవ్ టీజింగ్ బారిన పడుతున్నారు. పోలీసులకు చెబుదామంటే తల్లిదండ్రులకు భయపడి మౌనంగా ఉండిపోతున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న పలువురు పోకిరీలు ఇష్టారీతిన రెచ్చిపోతున్నారు.

ఒంటరిగా ఉన్న అమ్మాయిలు, మహిళలు కనిపిస్తే చాలు కొంత మంది ఆకతాయిలు వారిని వేధించడమే పనిగా పెట్టుకుంటున్నారు. గుడి, బడి, పార్కు, బస్టాండ్ అనే తేడా లేకుండా వేధిస్తున్నారు. అయితే మఫ్టీలో ఉన్న షీ టీమ్స్ బృందాలు పోకిరీలను పట్టుకుని తాటతీస్తున్నాయి. సిద్దిపేట జిల్లావ్యాప్తంగా షీ టీమ్ పలు బృందాలుగా విడిపోయి ఆకతాయిల భరతం పడుతూ తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారు. మరోసారి ఎవరి జోలికి వెళ్లకుండా అడ్డుకట్టవేస్తున్నారు.

మహిళల రక్షణే ధ్యేయం

సిద్దిపేట జిల్లావ్యాప్తంగా 32 హాట్‌స్పాట్ కేంద్రాలను షీ టీమ్ గుర్తించింది. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఆకతాయిలు అమ్మాయిలు, మహిళల్ని వేధిస్తుండటంతో అక్కడ పటిష్ఠమైన నిఘా పెట్టి మహిళలకు, యువతులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. సిద్దిపేటకు బాలికలు, యువతులు చదువుకోసం, మహిళలు ఉద్యోగరీత్యా, ఇంటిపనుల నిమిత్తం వస్తుండడంతో సీసీ కెమెరాల సహాయంలో నిఘా ఉంచుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 32హాట్‌స్పాట్ కేంద్రాలైన బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, ఆలయాలు, పార్కులతో పాటు మహిళలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా షీ టీమ్ పనిచేస్తున్నది.

సీసీ కెమెరాల నిఘా

జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు దాదాపు 251 మంది పోకిరీలపై షీ టీమ్ పోలీసులు ఈ-పెట్టీ కేసులు నమోదు చేశారు. జనవరిలో 33 మంది, ఫిబ్రవరిలో 53 మంది, మార్చిలో 48 మంది, ఏప్రిల్‌లో 60 మంది, మేలో 57 మంది పోకిరీలపై కేసులు నమోదు చేశారు. వీరిలో 121 మందికి రూ. 24,200 జరిమానా విధించారు. మిగిలిన 130 మంది మంది పోకిరీలపై కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అమ్మాయిలు, మహిళలను ప్రేమపేరుతో వెంటపడి వేధిస్తున్న వారిపై షీ టీమ్‌కు ఫిర్యాదులు వస్తే ముందుగా పోకిరీల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. దాంతో పాటు ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి మరోసారి మహిళల జోలికి వెళ్లకుండా గట్టి వార్నింగ్ కూడా ఇస్తున్నారు.

గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన

బాలికలు, అమ్మాయిలు, మహిళలను లైంగికంగా, ప్రేమపేరుతో వేధిస్తున్న వారి భరతం పట్టేందుకు సిద్దిపేట జిల్లా షీ టీమ్స్ పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో సదస్సులు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది పాఠశాలలు, కళాశాలల్లో దాదాపు 70 అవగాహన సదస్సులను నిర్వహించారు. జనవరిలో 25, ఫిబ్రవరిలో 24, మార్చిలో 10, ఏప్రిల్‌లో 11 అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలల్లో "గుడ్ టచ్, బ్యాడ్ టచ్" అంటూ చిన్నారులకు సైతం అవగాహన పెంపొందిస్తున్నారు. బ్యాడ్ టచ్ చేస్తే తల్లిదండ్రులకు నిర్భయంగా చెప్పాలని సూచిస్తున్నారు.

విద్యార్థులు, మహిళలు మౌనం వీడాలి

- అనురాధ, పోలీస్ కమిషనర్, సిద్దిపేట



పాఠశాలల్లో బాలికలు, కళాశాలల్లో అమ్మాయిలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న మహిళలు తమపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఆకతాయిలు ప్రేమపేరుతో వేధిస్తున్న విషయంలో మౌనం విడనాడాలి. ఇంట్లో ఎవరులేని సమయంలో కుటుంబసభ్యులు ఇబ్బందులకు గురి చేసినా షీ టీమ్ నంబర్ 8712667434కు కాల్ చేసి నిర్భయంగా, మీ సమస్యను వివరించాలి. సిద్దిపేట జిల్లాలో మహిళల రక్షణకు పోలీసుశాఖ పెద్దపీట వేస్తున్నది. పర్యాటక ప్రదేశాలతో పాటు, రద్దీగా ఉన్న ప్రాంతాలలో అమ్మాయిలు, మహిళలు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యను ధైర్యంగా చెప్పకుంటే, ఆకతాయిలు మరింతంగా రెచ్చిపోయే ప్రమాదముంది.

47 మంది ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్

మూడునెలల కాలంలో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన ఆకతాయిలు, వేధింపులకు గురిచేస్తూ షీటీమ్స్‌కు పట్టుబడిన 47 మంది ఈవ్‌టీజర్లకు శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్‌స్టేషన్ సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్లలో హైదరాబాద్‌లోని మహిళా భద్రతా విభాగం (ఉమెన్ సేఫ్టీ వింగ్) నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. కౌన్సెలింగ్‌లో మహిళలను ఎలా గౌరవించాలి, వారి పట్ల ప్రవర్తించాల్సిన తీరు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం ఎలాంటి శిక్షలకు గురవుతారనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ షీటీమ్ బృందాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

UNANIMOUS EPIC BLOCKBUSTER
నేడే చూడండి


సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70 - కాచిగూడ (తెలుగు 3D) 10.45,2.15,5.45,9.15
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 10.45,2.15,5.30,9.15
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (3D తెలుగు) 8.00,11.40,3.20,7.00,10.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.40,3.20,7.00,10.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తెలుగు 2D
తెలుగు 3D
హిందీ 3D
GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
నేడే చూడండి


వరంగల్
నిజామాబాద్
ఆదిలాబాద్
ఖమ్మం
మహబూబ్‌నగర్
మెదక్
కరీంనగర్
నల్గొండ
రంగారెడ్డి
రాయచూర్

'ఏబీవీపీ' ఆందోళన ఉద్రిక్తం

- సంగారెడ్డి డీఈవో ఆఫీస్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నం
- నాయకులు, పోలీసుల మధ్య తోపులాట

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల డీఈవో కార్యాలయాల ముట్టడికి యత్నించగా, మెదక్ జిల్లా కేంద్రంలో డీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు.

సంగారెడ్డి అర్బన్, జూన్ 28 : ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన డీఈవో కార్యాలయ ముట్టడి సంగారెడ్డి జిల్లాలో ఉద్రిక్తతకు దారితీసింది. సీఎం, డీఈవో డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు డీఈవో కార్యాలయంలోకి ఒక్కసారిగా చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నాయకులు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చివరికి పోలీసులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం డీఈవో కార్యాలయ ఏడీ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజు మాట్లాడుతూ ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆ పార్టీని బొందపెట్టారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భారతి, మహేశ్, అనిల్, పవన్‌తదితరులు పాల్గొన్నారు.

డీఈవో దిష్టిబొమ్మ దహనం

మెదక్ అర్బన్, జూన్ 28: ప్రైవేటు స్కూల్స్‌లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న, అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ.. మెదక్ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫాం అమ్ముతున్న డీఈవో చర్యలు తీసుకోకుండా ప్రైవేటు యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులను వసూలు చేస్తూ.. పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేక విద్యార్థులతో పని చేయిస్తున్నారన్నారు. వెంటనే ప్రైవేటు పాఠశాలల ఆగడాలను అరికట్టి, నిబంధనలు పట్టించుకోని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు విజ్ఞాన్, నిఖిల్, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.


సంగారెడ్డి డీఈవో కార్యాలయం ఎదుట బైఠాయించిన నాయకులు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట క్రైం, జూన్ 28 : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్ వర్ధిన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట డీఈవో ఆఫీస్ ఎదుట ఏబీవీపీ నాయకులతో ధర్నాకు దిగి మాట్లాడారు. తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా పార్టీలు మారాయి కానీ, విద్యార్థులు బతుకులు మారలేదన్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు న్యాయం దొరకకపోతే గద్దె దించడం ఖాయమన్నారు. అనంతరం అడిషనల్ డీఈవో వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య, పవన్, నగర కార్యదర్శి పర్షరాం, రాజేష్, రాజు, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ డీఈవో వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఏబీవీపీ నేతలు, సిద్దిపేట డీఈవో కార్యాలయం వద్ద బైఠాయించిన నాయకులు

అడవి పందిని తప్పించబోయి

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు.. ఒకరి మృతి

కౌడిపల్లి, జూన్ 28 : అడవి పంది అడ్డు రావడంతో ఆగి ఉన్న లారీని కారు బలంగా ఢీ కొనడంతో ఒకరు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తుకిని శివారులో గురువారం అర్ధరాత్రి జరిగింది. మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి గ్రామానికి చెందిన కొనంటి మహేష్‌గౌడ్ తన కారులో తునికి గ్రామానికి చెందిన బంధువు అయిన నర్సాగౌడ్ ఇంటికి సొంత పని ఉందంటూ రాత్రి 11 గంటల ప్రాంతంలో బయలు దేరాడు. ఇదే క్రమంలో గురువారం రాత్రి 12 గంటల ప్రాంతంలో తునకి గేట్ సమీపంలోకి రాగానే అడవి పంది అడ్డు రావడంతో తప్పించబోగా రోడ్డు పక్కన పార్కు చేసి ఉంచిన లారీని కారు బలంగా ఢీ కొన్నది. దీంతో కారు పూర్తిగా లారీ కిందకు వెళ్లిపోవడంతో మహేష్‌గౌడ్ కారులో ఇరుక్కుపోయాడు. విషయం తెలిససుకున్న పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని కారును ఎక్స్‌కవేటర్ సహాయంతో తీసిచూడగా అప్పటికే మహేష్ మృతిచెందాడు. మహేష్‌గౌడ్ భార్య ఫిర్యాదు మేరకు కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లారీ కిందికి దూసుకెళ్లిన కారు, మహేష్‌గౌడ్(ఫైల్)

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి మూడేళ్ల జైలు

సంగారెడ్డి క్రైం, జూన్ 28 : ఓ బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ జిల్లా పోక్సో కోర్టు, జిల్లా మొదటి అదనపు న్యాయాధికారి కె.జయంతి శుక్రవారం తీర్పు చెప్పారు. కంది మండలానికి చెందిన బేగరి మురళి(24) 2017 సంవత్సరంలో ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక వేధించాడు. ఆ బాలిక తల్లిదండ్రులు సంగారెడ్డి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ శివలింగం కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కాగా నిందితుడు బేగరి మురళికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా, జరిమానా చెల్లించకుంటే రెండు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

జూలై 05న బ్రహ్మాండమైన విడుదల

ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జె.పి.సినిమాస్ - చందానగర్
SKML MOTION PICTURES 9299992173

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 2వ వారం


రుక్మిణి 70ఎంఎం - సంగారెడ్డి 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ 70ఎంఎం - జగిత్యాల
PARAM JYOTHI FILMS 9848028739

మున్సిపల్‌లో మూలుగుతున్న స్టీల్ ప్లేట్లు, గ్లాసులు

అటకెక్కిన ప్లాస్టిక్ నివారణ


తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో భద్రపరిచిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు

తూప్రాన్, జూన్ 28: ప్లాస్టిక్ నివారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమం అటకెక్కింది. తడి, పొడి చెత్త సేకరణ జాడే లేకుండా పోయింది. పట్టణ ప్రగతి, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు తూతు మంత్రంగా చేస్తున్నారు. ఫలితంగా పట్టణ పరిశుభ్రత గాలికి వదిలేసినట్లుగా తయారైంది. తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. తడి, పొడి చెత్త సేకరణ చేస్తామని చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ చేస్తున్న చర్యలకు మద్దతుగా ఓ ప్రైవేటు కంపెనీ ప్లాస్టిక్ నిషేధం చేసేందుకు సహకరించింది. అంతకుముందు పట్టణంలో వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోడానికి మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించింది. వేడుకల్లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు వాడకుండా చూడాలని చర్యలు చేపట్టారు. దీని కోసం స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను సీఎస్ఆర్ పథకం కింద ఓ ప్రైవేటు కంపెనీ అందజేసింది. వెయ్యి స్టీల్ ప్లేట్లు, వెయ్యి స్టీల్ గ్లాసులు, ఇతర స్టీల్ సామగ్రిని అందజేసింది. వాటిని ఏడాది క్రితమే అందజేయగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించేందుకు నిర్ణయించారు. వాటిని మెప్మా సిబ్బందికి అందజేయగా బీరువాల్లో భద్రపరిచారు. ఏడాది గడిచిపోయినప్పటికీ వాటి వినియోగంపై ప్రచారం నిర్వహించకపోగా, కంపెనీ అందజేసిన స్టీల్ ప్లేట్లు, గ్లాస్‌లు అందజేసే ప్రయత్నం కూడా చేయలేదు. మహిళా సంఘాల సభ్యులు అందజేయాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ సభ్యులకు అందజేసే ప్రయత్నం కూడా చేయలేదు. ప్రైవేటు కంపెనీ ఓ మంచి లక్ష్యంతో అందజేసిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు మూలకు చేరడంతో ఫలితం లేకుండా పోయింది. అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై తీసుకుంటున్న చర్యలో స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

అవగాహనకు చర్యలు తీసుకుంటున్నాం

ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా ప్రజల్లో చైతన్య తెచ్చే కార్యక్రమం తీసుకోబోతున్నాం. బ్యానర్లు, పోస్టర్ల సహాయంతో ప్రచారం చేస్తాం. ఇప్పటికే ఆడియో అనౌన్స్‌మెంట్ సిద్ధం చేశాం. ప్లాస్టిక్ వినియోగించకుండా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు అదే ధరకు అందజేసే చర్యలు తీసుకుంటాం. ప్లాస్టిక్ వాడితే ప్రజలకు సైతం జరిమాన వేస్తాం.

\- ఖాజా మొహిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్

మహాత్ముడి సాక్షిగా..
విద్యార్థులే స్వీపర్లు

స్కావెంజర్లను తొలగించడంతోనే ఈ దుస్థితి



గడిపెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో చీపురుతో ఊడుస్తున్న విద్యార్థి

అల్లాదుర్గం, జూన్ 28 : బడి మానేసిన బడీడు పిల్లలను, బాల కార్మికులను పాఠశాలలో చేర్పించి విద్యనందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించింది. కానీ, బడుల్లో మాత్రం విద్యార్థులే స్వీపర్లుగా మారుతున్నారు. అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు రోజు సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత చీపుర్లను పడుతు తరగతి గదులను, పాఠశాలను శుభ్రం చేస్తున్నారు. స్థానికులు శుక్రవారం పాఠశాలను సందర్శించగా ఈ దృశ్యాలను కనిపించాయి. ఇలా పాఠశాల తరగతి గదులను ఊడ్చడం ఏమిటంటూ విద్యార్థులను వారు ప్రశ్నించగా తాము ప్రతీ రోజు పాఠశాల ముగిసిన తర్వాత ఊడ్చి వెళ్లిపోతామని విద్యార్థులు తెలిపారు. పారిశుధ్య పనులను చేసే స్కావెంజర్లను మూడేళ్ల క్రితం తొలగించారు. పాఠశాల నిర్వహణను ఆయా గ్రామాల పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించింది. అయితే, పంచాయతీ పారిశుధ్య కార్మికులు సైతం పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొన్నది.

మల్లన్న ఆలయానికి
రూ.84.51 లక్షలు ఆదాయం

- ప్రశాంతంగా సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం
- తలనీలాలు, కొబ్బరికాయల విక్రయం తదితరాల వాయిదా



టెండర్ బాక్సును తెరిచి షెడ్యూల్స్ పరిశీలిస్తున్న సిబ్బంది

చేర్యాల, జూన్ 28 : కొమురవెల్లి మల్లన్న ఆలయంలో శుక్రవారం ఈవో బాలాజీ శర్మ ఆధ్వర్యంలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.84.51లక్షల ఆదాయం సమకూరింది. అలాగే పలు విభాగాలకు సంబంధించి గతేడాది కన్నా అధికంగా ఆదాయం సమకూరనున్నది. మల్లన్న ఆలయ ఆవరణలో కొబ్బరికాయల విక్రయ హక్కు రూ.32.50లక్షలు, ఎల్లమ్మ ఆలయంలో ఒడిబియ్యం, శేషవస్త్రాల సేకరణను రూ.15.60లక్షలు, కోరమీసాలు, వెండి మొక్కుబడుల విక్రయ హక్కును రూ.16.25లక్షలు, పూజా సామగ్రి, కూల్‌డ్రింక్స్ విక్రయం రూ.15.65 లక్షలు పలికాయి. ప్రసాద తయారీకి సంబంధించి 100 గ్రాముల పరిమాణం గల చిన్న లడ్డూ రూ.18.50, అభిషేకం లడ్డూ రూ.11.50, పులిహోర ప్యాకెట్ 80పైసలు, సిరా ప్రసాదం 20పైసలు చొప్పున, లీటరు పాలకు రూ.55, కిలో పెరుగు రూ.20 చొప్పున ఖరారైంది. నిత్యం పూలు, పూలదండల సరఫరా రూ.1,195 ధర పలికింది. సులభ్ కాంప్లెక్స్ బ్లాక్ లీజు ద్వారా రూ.4.51లక్షలు సమకూరనున్నాయి. తలనీలాల సేకరణ, మల్లన్న, ఎల్లమ్మ ఆలయ ఆవరణలో కొబ్బరి ముక్కల సేకరణ, ఎల్లమ్మ ఆవరణలో కొబ్బరి కాయల విక్రయం, చెప్పుల స్టాండు, బ్యాగులు భద్రపరుచుట, మల్లన్న ఆలయంలో ఒడిబియ్యం, పసుపు, వస్త్రాల సేకరణకు గతేడాదికన్నా తక్కువ పాట రావడంతో వాయిదా వేశారు.

సెల్‌ఫోన్ డిపాజిట్ టెండర్ ఎత్తివేతపై భక్తుల హర్షం

గతసంవత్సరం సెల్‌ఫోన్ డిపాజిట్ టెండర్‌దారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసి భక్తులపై దౌర్జన్యం ప్రదర్శించిన విషయం తెలిసింది. బలవంతంగా ఫోన్లు లాక్కుని భౌతిక దాడులకు పాల్పడగా వివాదాస్పదం కావడంతో దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఈవో బాలాజీశర్మ ఈసారి డిపాజిట్ టెండర్ ఎత్తివేయడం పట్ల భక్తులు హర్షం వెలిబుచ్చుతున్నారు. వేలం పాటలలో జడ్పీటీసీ సిలివేరు సిద్దప్ప, ఆలయ ఏఈవోలు బుద్ది శ్రీనివాస్, గంగా శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో
ఇతర శాఖల అధికారుల జోక్యం వద్దు !

- నల్లగొండ డాక్టర్లు, సిబ్బందికి వైద్యుల మద్దతు
- సంగారెడ్డి జీజీహెచ్‌లో డాక్టర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన



సంగారెడ్డి జీజీహెచ్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న డాక్టర్లు

సంగారెడ్డి అర్బన్, జూన్ 28 : నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో అక్కడి కలెక్టర్ ఆదేశాల మేరకు ఇతర శాఖ అధికారుల జోక్యాన్ని నిరసిస్తూ, సంగారెడ్డిలోని జీజీహెచ్ డాక్టర్లు శుక్రవారం నిరసన తెలిపారు. అక్కడి ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బందికి మద్దతుగా ఇక్కడ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీటీజీడీఏ) సంగారెడ్డి యూనిట్ అధ్యక్షురాలు డా.లావణ్య, కార్యదర్శి డా.రమేశ్‌లు మాట్లాడుతూ ఆస్పత్రిలో ఇతర శాఖల అధికారుల పెత్తనం సరికాదన్నారు. హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేని అధికారులను పర్యవేక్షణకు ఎలా వేస్తారని ప్రశ్నించారు. అక్కడి కలెక్టర్ ఉత్తర్వులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ ఆస్పత్రి డాక్టర్లకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీజీటీఏ కోశాధికారి సంతోష్, ప్రసాద్, గోవింద్, శ్రీకాంత్, కిరణ్, అనిల్, అశోక్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ముగిసిన వర్క్‌షాప్

పటాన్‌చెరు రూరల్, జూన్ 28 : ఎఫ్‌జీఏలు, వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకునే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రయోగాత్మక కార్యశాల శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఫీల్డ్, ప్రోగ్రామబుల్ గేట్ అరేస్ (ఎఫ్‌జీఏ)పై అధ్యాపకులు, పరిశోధకులకు సమగ్ర అవగాహన కల్పించడానికి, ఈ కార్యశాలలో ఎఫ్‌జీఏ ఆర్కిటెక్చర్, డిజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నికల్‌పై దృష్టి సారించే సిద్ధాంతిక సెషన్‌లో పాటు ప్రాక్టికల్ ల్యాబ్‌లను నిర్వహించారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ కృత్రిమ మేథతో సహా వివిధ రంగాలలో ఎఫ్‌పీజీఏల బహుముఖ అనువర్తనాలను అన్వేషించేలా ప్రోత్సహించారు. ఈ కార్యశాలలో పాల్గొన్న దాదాపు 40 మంది అధ్యాపకులు, పరిశోధక, సీజ్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించగా, నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ముడిమేల వందన సమర్పణ చేశారు.



గీతంలో నిర్వహించిన కార్యశాలలో మాట్లాడుతున్న ప్రొఫెసర్



రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



నిలిచిపోయిన బ్రిడ్జి పనులు

రోడ్ల మధ్యలో స్తంభాలు..
పూర్తికాని మురుగు కాలువలు

కొండపాక మండలంలో అస్తవ్యస్తంగా సిద్దిపేట రింగ్‌రోడ్డు నిర్మాణం.. మధ్యలోనే నిలిచిన పనులు

కొండపాక, జూన్ 28 : కొండపాక మండలం నుంచి నిర్మిస్తున్న సిద్దిపేట రింగ్ రోడ్డు పనులు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడికక్కడ పనులను మధ్యలోనే నిలిపివేయడంతో ఇబ్బందికరంగా మారింది. వర్షం పడితే నీరునిలిచి చిత్తడిచిత్తడి తయారవుతోంది.

సిద్దిపేట చుట్టూ అన్ని గ్రామాలను కలుపుతూ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నంగునూరు మండలం పాలమాకుల, వెంకటాపూర్, తిమ్మాయిపల్లి నుంచి బందారం మీదుగా దుద్దెడ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులు పూర్తికావచ్చాయి. బందారం నుంచి దుద్దెడ వరకు పనులను ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. దుద్దెడలో ఒకవైపు మాత్రమే బీటీ రోడ్డు వేశారు. రెండో వైపు విద్యుత్ స్తంబాలు రోడ్డు పక్కకు తొలగించకుండా మధ్య నుంచే కంకర వేసి నిర్మాణ పనులు చేశారు. విద్యుత్ స్తంభాలను తొలగించి పక్కకు ఏర్పాటు చేసిన తర్వాత రోడ్డు పోయాల్సి ఉండగా స్తంభాలను అలాగే ఉంచి రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో వాహనాలపై వెళ్లేవారు రాత్రి వేళల్లో ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉంది. అలాగే రోడ్డుకు ఇరువైపులా మురుగు కాల్వలను ఎత్తుగా చేయకుండానే అలాగే ఉంచడంతో వాటిలో మట్టి, కంకర పడి కూరుకపోయాయి.

ఆగిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం

దుద్దెడ బందారం వెళ్లే రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఉన్న లోలెవెల్ బ్రిడ్జిని తొలగించారు. పనులను ప్రారంభించి మధ్యలోనే నిలిపివేశారు. దుద్దెడ నుంచి బందారం, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు వెళ్లేందుకు బ్రిడ్జి పక్క నుంచి తాత్కాలిక రోడ్డును వేశారు. నెలరోజుల నుంచి పనులు ఆగిపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వర్షాలు పడితే ఈ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారుతుందని ఆయా గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని పనులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

సబ్సిడీ గ్యాస్
సిలిండర్లు పక్కదారి

వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వైనం

శివ్వంపేట, జూన్ 27 : గృహ అవసరాల నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ పక్కదారి పడుతుంది. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా స్వీట్‌హౌజ్, హోటళ్లు, టిఫిన్ సెంటర్‌లు, పరిశ్రమల్లో వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. దొంతి గ్రామంలోని హోటల్‌లో హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచడం దీనికి నిదర్శనం. మండల కేంద్రమైన శివ్వంపేటతోపాటు గోమారం, దొంతి శభాష్‌పల్లి, పలు గ్రామాల్లో ఎక్కువగా ఇలా జరుగుతోంది. వ్యాపార, వాణిజ్య అవసరాలకు సబ్సిడీ లేని గ్యాస్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గ్యాస్ ఏజెన్సీలు సైతం అసలైన గృహ వినియోగదారులకు ఇబ్బందులకు గురి చేస్తూ వ్యాపారులకు మాత్రం అడిగిన వెంటనే గ్యాస్‌ను అందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అసలైన లబ్ధిదారులకు సకాలంలో గ్యాస్ అందడం లేదు. ఈ విషయమై డీఎస్‌వో బ్రహ్మారావును సంప్రదించగా పర్యవేక్షించి నిబంధనలను విరుద్ధంగా సబ్సిడీ గ్యాస్ వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



దొంతి గ్రామంలోని ఓ హోటల్‌లో నిల్వ ఉంచిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు

ఆరోగ్య కేంద్రాలకు
అనుమతి తప్పనిసరి

- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం పొందాలి
- సంగారెడ్డి ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా.గాయత్రీదేవీ

సంగారెడ్డి అర్బన్, జూన్ 28 : జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతి పొందాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా.గాయత్రీదేవీ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో ఏప్రిల్ నుంచి జూన్ 15 వరకు దరఖాస్తు చేసుకున్న వైద్య సంస్థల వివరాలు కలెక్టర్ సంగారెడ్డి వెబ్‌సైట్‌లో పొందుపర్చామని, ఏమైనా అభ్యంతరాలుంటే సరైన ఆధారాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. వైద్య సంస్థల పరిశీలనకు ఏడు బృందాలను నియమించామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని కేంద్రాలపై రూ.2 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు ఆ కేంద్రాలను మూసివేస్తామని హెచ్చరించారు. దరఖాస్తు చేసుకోని వారు వచ్చే నెల 5వ తేదీలోపు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులు రికార్డ్ నిర్వహించాలని, ఆస్పత్రికి సంబంధించిన అన్ని అనుమతులు బయో మెడికల్ వేస్ట్, పొల్యూషన్, ఫైర్ సర్టిఫికేట్లు పొంది ఉండాలని పేర్కొన్నారు. రోగులకు అర్థమయ్యే విధంగా ధరల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఆర్‌ఎంపీ డాక్టర్లు తమ పరిధికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం ప్రతీ నెల స్కానింగ్ నివేదికలు సమర్పించని కారణంగా శుక్రవారం ఆమె తనిఖీ చేసి స్కానింగ్ కేంద్రాన్ని మూసివేశారు.

ఎస్సీఈఆర్‌టీలో
ఉపాధ్యాయురాలికి చోటు



మాధవి

దుబ్బాక టౌన్, 28: దుబ్బాక మండలం లచ్చపేట గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి సక్సెస్ స్టోరీని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ గుర్తించింది. ఈ విద్యాసంవత్సరానికి(2023-24)గాను ప్రచురించిన స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, హార్బింజర్ ఆఫ్ చేంజ్(ఎస్సీఈఆర్‌టీ) పుస్తకంలో ఆమె సక్సెస్ స్టోరీని ప్రచురించింది. నూతన బోధన ఉపకరణాల రూపకల్పన చేయడంతో వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తున్నందుకుగాను ఆమెకు ఈ గుర్తింపు లభించింది. మాధవిని హెడ్‌మాస్టర్ సహా ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

- కిశోర బాలికలకు 16 వస్తువులతో కూడిన న్యూట్రీషన్ కిట్లు
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి



బాలికకు న్యూట్రీషన్ కిట్‌ను అందజేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి రూరల్, జూన్ 28 : పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బేటి బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిత సాధికారత కేంద్రం (డీహెచ్‌ఈడబ్ల్యూ) ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లో శుక్రవారం బాలికలకు న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, ఆరోగ్యంగా ఉంటేనే ఏ రంగంలో అయినా రాణిస్తారని అన్నారు. కిశోర బాలికల పెరుగుదల చాలా వేగంగా ఉంటుందని, పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 360 మంది బాలికలకు 16 వస్తువులతో కూడిన న్యూట్రీషన్ కిట్లను అందించామన్నారు. ఈ కిట్‌లోని ప్రతీ వస్తువు ఉంతో ఉపయోగకరమైనదని, వాటిని వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి, డీసీపీవో రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, బాలికలు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వారంలోగా పనులు పూర్తవ్వాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వారంలోగా పూర్తి చేయాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నూతన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి ఆహ్లాదకరంగా మారుస్తున్నామన్నారు. పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డీఈఏఈలను ఆదేశించారు.

హృదయ ఆధారిత బోధనను అలవర్చాలి

కేజీబీవీ విద్యార్థులకు హృదయ ఆధారిత విద్యాబోధన, నైపుణ్యాలు, ప్రాజెక్టు నిపుణ లాంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రకాశవంతమైన మనసులో విద్యార్థులు కళ్లు మూసుకుని రంగులు గుర్తించడం, జ్ఞాన సంబంధమైన అభిజ్ఞ నైపుణ్యాలు లాంటివి అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించే వీలుంటుందని పేర్కొన్నారు. కేజీబీవి విద్యార్థులకు మెడిటేషన్ అలవాటు చేయాలని సూచించారు. 17 కేజీబీవీ టీచర్లు, విద్యార్థులకు హెల్ప్ ప్రోగ్రామ్ శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఇతర పాఠశాలల్లోని విద్యార్థులకూ ట్రైనింగ్ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఈవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో పీడీ జ్యోతి, కేజీబీవీ అధికారి సుప్రీయ, ఆర్పీ వెంకటేశం, శిక్షకులు కన్నా, శాంతివనం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలి
- స్పెషల్ డ్రైవ్ ద్వారా భూ సమస్యలకు పరిష్కారం
- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

వెల్దుర్తి, జూన్ 28 : ఆరోగ్యానికి కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం వెల్దుర్తి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రిలోని వృద్ధురాలితో వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగారు. ప్రాథమిక ఆరోగ్య, పశువైద్య కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న మందుల వివరాలను ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సౌజన్య, వెటర్నరీ వైద్యురాలు రేఖను అడిగి తెలుసుకున్నారు. పశు వైద్యాధికారులు సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డు రూమ్, ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రైతుల దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో 100 ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ తులసీరామ్, ఆర్ఐ జయభరత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్, వెల్దుర్తి పంచాయతీ ఈవో బలరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

పది నెలలుగా వేతనాల్లేవ్?

- దిక్కుతోచని పరిస్థితిలో పంచాయతీ సిబ్బంది
- కుటుంబాన్ని పోషించుకోలేక అప్పులపాలు



సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు (ఫైల్)

సిద్దిపేట అర్బన్, జూన్ 28 : గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు 10 నెలల నుంచి జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, వైకుంఠధామాలు, వీధి దీపాలు, డంపింగ్‌యార్డ్, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు జీతాలు రాక విలవిలలాడుతున్నారు. కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, అప్పు చేసి బతకాల్సిన దుస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా తమ పరిస్థితులు మారలేదని మండిపడుతున్నారు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీల్లో 2500 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఆయా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు.

కార్మికుల డిమాండ్‌లు

పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడంతోపాటు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాత కేటగిరీలను కొనసాగించాలని కోరుతున్నారు. సంవత్సరాల తరబడి పనులు చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలంటున్నారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. దహన ఖర్చులను రూ.10 నుంచి 20 వేలకు పెంచాలంటున్నారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

అప్పు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తోంది

పది నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబాన్ని పోషించడం చాలా కష్టంగా మారింది. పనిచేస్తే కానీ కడుపు నిండని మాకు నెలల తరబడి జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జీతాలు వస్తాయన్న ఆశతో అప్పులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జీతాలు చెల్లించాలని కోరుకుంటున్నాం.

- రాజనర్సు, గ్రామ పంచాయతీ కార్మికుడు, పొన్నాల

సమస్య పరిష్కరించేంతవరకు సమరశీల పోరాటం

గత పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రభుత్వం చెల్లించాలి. ప్రభుత్వం మారిన పంచాయతీ కార్మికుల తలరాతలు మారలేదు. చాలీచాలని వేతనాలు ఇస్తూ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. ఇచ్చే అకాస్త వేతనాలు కూడా సమయంకు ఇవ్వడం లేదు. పెండింగ్ వేతనాలు చెల్లించి కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం.

-గోపాలస్వామి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి.

ఆర్టీఏ సిబ్బంది పెన్‌డౌన్



నిరసన తెలుపుతున్న ఆర్టీఏ అధికారులు

సిద్దిపేట క్రైం, జూన్ 28: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై గురువారం ఆటో యూనియన్ నాయకులు చేసిన దాడికి నిరసనగా శుక్రవారం సిద్దిపేట ఆర్టీఏ అధికారులు, సిబ్బంది పెన్‌డౌన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఏ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీవో కొండల్‌రెడ్డి, ఎంవీఐ శంకర్ నారాయణ, ఏఎంవీఐ సంతోష్‌రెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్జకుంటలో పౌరహక్కుల దినోత్సవం

చేర్యాల, జూన్ 28: చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో నేడు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దారు మొహమ్మద్ సమీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పీవీ నరసింహారావు దేశానికి ఆదర్శం

● జయంతి వేడుకల్లో నాయకులు

ములుగు, జూన్ 28: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతకింది రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పీవీ నరసింహారావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారతదేశానికి బాటలు వేసిన అపర మేధావిగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, తుర్పింటి రాజు, గోసుల విజయ్, ఎల్లం, నవీన్, అంజి పాల్గొన్నారు.

● **అక్కన్నపేట:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల మల్లారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ. అక్బర్ పాషా, నాయకులు పీరెల్లి లింగమూర్తి, పత్తిపాక త్రిమూర్తి, కాశబోయిన ఎల్లయ్య, పులికాశి రమేష్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కోహెడ: పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అక్కన్నపేట: మాజీ ప్రధాని పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

● **కోహెడ:** మండల కేంద్రంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పేదలు, రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు బస్వరాజు శంకర్, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, నాయకులు బందెల బాలకిషన్, గాజుల రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

● **గజ్వేల్:** ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకల్లో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో బాధ్యతలు చేపట్టి, ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు నాయిని యాదగిరి, తీగుల్ మాజీ సర్పంచ్ భానుప్రకాశ్‌రావు, కాంగ్రెస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, గోపాల్‌రావు, చెట్టిపల్లి అనిల్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లతో పోలీసులు

నంగునూరు, జూన్ 28: అనుమతి లేకుండా అక్కెనపల్లి పెద్ద వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున ఖాతా పెద్ద వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి, మూడు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'వాల్టాకు తూట్లు' నంగునూరు కేంద్రంగా ఇసుక దందా అనే వార్తకు స్పందించిన పోలీసులు దాడులు చేశారు. సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, రాజగోపాలపేట పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఖాతా గ్రామ శివారులో ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులకు 8712667445, 8712667447, 8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

● జిల్లా వ్యవసాయశాఖ అధికారి మహేశ్

చిన్నకోడూరు, జూన్ 28 : రైతులు పంట మార్పిడి పద్ధతిని అవలంబించడం ద్వారా ఎలాంటి తెగుళ్లు సోకవని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేశ్ సూచించారు. శుక్రవారం చిన్నకోడూరు మండలంలోని చౌడారం అనుబంధ గ్రామమైన ఎల్లమ్మజాలులో ఇఫ్కో కంపెనీ, ఎఫ్‌పీవో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు డ్రోన్, నానో యూరియా, నానో డీఏపీ వాడకం, లాభాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, ఏవో జయంత్‌కుమార్, ఎఫ్‌పీవో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

జగదేవ్‌పూర్, జూన్ 28: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని జగదేవ్‌పూర్ పీహెచ్‌సీ వైద్యుడు సత్యప్రకాష్ అన్నారు. జగదేవ్‌పూర్‌లో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, ఎస్సీ హాస్టల్‌లో పరిసరాల పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, మనం ఏ వస్తువులను అయిన ముట్టుకొని వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ జితేందర్‌రెడ్డి, రమేష్, ఫీల్డ్ వర్కర్, కస్తూర్బా ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, హాస్టల్ వార్డెన్ శ్యామల, ఆశావర్కర్లు నిర్మల, కవిత పాల్గొన్నారు.

సమష్టి కృషితో పాఠశాలను కాపాడుకుందాం

● ఎంఈవో ఉదయ్‌బాస్కర్‌రెడ్డి

మద్దూరు, జూన్ 28: నిజాం కాలం నుంచి ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన నాటి ఘన చరిత్ర ఉన్న ఉన్నత పాఠశాలను సమష్టి కృషితో కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంఈవో ఉదయ్‌బాస్కర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షతన గ్రామస్థులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో మాట్లాడారు. 6 నుంచి 10 వ తరగతి వరకు ఆంగ్ల, ఊర్దూ మీడియాలలో మొత్తం 57 మంది విద్యార్థులున్నారని, విద్యార్థుల సంఖ్య పెంచుకునేలా డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పాటు అందుతున్న నాణ్యమైన విద్య గురించి వివరించాలని సూచించారు. ప్రస్తుతం పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి, ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, ఉపాధ్యాయులు అంజయ్యతో పాటు రేబర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకయ్య, మాజీ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

'ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు'

హుస్నాబాద్‌రూరల్, జూన్ 28: తహసీల్దార్ కార్యాలయానికి సమస్యలు విన్నవించి పరిష్కారం కోసం వచ్చే ప్రజల్ని అధికారులు ఇబ్బంది పెట్టొద్దని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించాల్సిన అధికారులు అమాయకులైన ప్రజల్ని రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. అధికారులు తమ ప్రవర్తనను మార్చుకుని కార్యాలయానికి వచ్చే ప్రజల్ని గౌరవించి వారి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.

పదైనా తెరుచుకోని పీహెచ్‌సీ!



మద్దూరు మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సిబ్బందికి సమయపాలన లేకుండా పోయింది. ఉదయం 9 గంటలకు తెరుచుకోవాల్సిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం 10 గంటలైనా తెరుచుకోవడంలేదు. గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన కుక్కల మల్లయ్య తన భార్య యాదవ్వకు జ్వరం రావడంతో పీహెచ్‌సీకి తీసుకువచ్చాడు. ఆస్పత్రి తెరవకపోవడంతోవెంట తెచ్చుకున్న సద్దిని అక్కడే కూర్చొని తిన్నారు. ఆలస్యంగానైనా విధులకు కేవలం నలుగురే హాజరయ్యారు. ఇదే ఆస్పత్రిలోని ఓ గదిలో యునాని ఆస్పత్రిని కొనసాగిస్తున్నా వైద్యాధికారితో పాటు కాంపౌండర్ విధులకు హాజరుకాలేదు. పీహెచ్‌సీలో సిబ్బంది సమయపాలన పాటించే విధంగా డీఎంహెచ్‌వో ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

\- మద్దూరు

లక్ష్మీపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్

బెజ్జంకి, జూన్ 28: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పల్లె శారదను సస్పెండ్ చేస్తూ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. శారదకు బదులుగా ఆమె భర్త యేసురెడ్డి విధులు నిర్వహిస్తూ, ఉపాధి హామీ పనికి వచ్చే కూలీలను బెదిరిస్తూ, అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన అధికారులు శారదను సస్పెండ్ చేశారు.

'ఉద్యోగ విరమణ తప్పనిసరి'

వర్గల్, జూన్ 28: ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి సరోజిని అన్నారు. శుక్రవారం వర్గల్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో బీసీ హాస్టల్ వార్డెన్ మేకల మల్లయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు మురళీ, జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

PLOT FOR SALE

★ గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్రదించగలరు: 8143366630/ 9989554915 AJH-001965

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆదర్శ పాఠశాలలో నేడు స్పాట్ అడ్మిషన్లు

సిద్దిపేట రూరల్, జూన్ 28: ఆదర్శ పాఠశాలలో 6,7,8,9,10 తరగతుల్లో ప్రవేశాలకు నేడు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6,7,8,9,10 తరగతుల్లో అడ్మిషన్ పొందుటకు ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుందని అన్నారు.

నోట్‌బుక్‌ల పంపిణీ

హుస్నాబాద్‌రూరల్, జూన్ 28: హుస్నాబాద్ మండలం వంగరామయ్యపల్లి పంచాయతీలోని పూల్‌నాయక్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హుస్నాబాద్ ప్రాణదాత ఆస్పత్రి ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లు, పాఠశాలకు స్టేషనరీని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, సప్తరుషీ, రంజిత్, భారతి, భూక్య రవి తదితరులు ఉన్నారు.

వాహన వేలం

చేర్యాల, జూన్ 28: చేర్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల పట్టుబడిన ద్విచక్రవాహనాన్ని జూలై 2వతేదీన స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలం పాట వేయనున్నామని, ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనాలని ఎక్సైజ్ ఎస్ఐ సురేశ్ తెలిపారు.

భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారానికి ఎంపిక

గజ్వేల్, జూన్ 28: గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారని తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ తెలిపారు. వివిధ రాష్ట్రాలలో ప్రతిభ కనబరిచిన వారికి జాతీయ స్థాయిలో పురస్కారాలను అందజేస్తున్నామని, భక్తిరంగంలో రామరాజుకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ నెల 30న కరీంనగర్ పట్టణంలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు.

భూమిపై హక్కులు కల్పించాలి

జగదేవ్‌పూర్, జూన్ 28: నలభైయాభై ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని, కొంతమంది గ్రామస్థులు తమ భూమిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని బాధిత రైతులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సూర నర్సయ్య, కొండయ్యలకు చెందిన సర్వే నెంబర్ 164లో నాలుగు ఎకరాల భూమి ఉన్నది. నలభైయాభై ఏళ్ల నుంచి ఆ భూమిని సాగు చేస్తున్నట్లు బాధిత రైతులు తెలిపారు. ఇటీవల గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తమ పేరు మీద పట్టా చేయిస్తామని నమ్మించి మోసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి భూమిపై హక్కులు కల్పించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కృష్ణమోహన్‌రావుకు వినతి పత్రం అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 164లో ఉన్న భూమి వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని, ఎవరికి పట్టాలు చేయలేదని తెలిపారు. ఇదే విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధిత రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Sidipet Dist is dealing with financing business in the course of business Smt. Dudekula Haimadhi Begam, W/o Dudekula Bhasheerudhin, approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the House bearing No.5-2/1, admeasuring 165.38 Sq.yards or 138.27 Sq.mtrs, having its plinth area 311.75 Sq.feets with R.C.C. roof, having its plinth area 229.19 Sq-feets with A.C.C. Sheet, Situated at Singatam Village, Gajwel Mandal, Siddipet District, under Singatam Grampanchayath and Bounded as follows:- NORTH : Road, SOUTH : House of Pandari, EAST: House of Bheemar Krishna, WEST: Open Place of Pandar towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, Advocate
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpuri, Uppal, Hyderabad.
Cell: 9948104019

మూలకు పడ్డ ఫర్నిచర్



గదిలో ఉన్న నూతన ఫర్నిచర్

మర్కుక్, జూన్ 28: మండలంలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలకు మంజూరు అయిన కుర్చీలు, టేబుళ్లు, బీరువాలు, ఒక రూంలో దర్శనమిచ్చాయి. అన్ని కొత్తవే. కానీ వాడుకోడానికి నోచుకోలేకపోతున్నామని స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో ఉదయ్‌భాస్కర్‌రెడ్డిని వివరణ కోరగా త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.

ఎర్రవల్లిలో సామూహిక అక్షరాభ్యాసం

మర్కుక్, జూన్ 28: మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త అమరసింహ, స్థానిక ఎంపీటీసీ ధనలక్ష్మి, కృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజులతో పాల్గొని విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాలమణి, కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు, శ్రీశైలం, కుమార్, అన్నపూర్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీల్లో 10 మంది ఎంపిక



క్రీడా పోటీల్లో విద్యార్థులు

మద్దూరు, జూన్ 28: మద్దూరు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో 10 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం మద్దూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షతన క్రీడా పాఠశాల ప్రవేశానికి నిర్వహించిన పోటీల్లో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నేడు జిల్లా స్థాయిలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల పీడీ దామెర ప్రేమ్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, సీనియర్ క్రీడాకారుడు పిడిశెట్టి గౌరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

మద్దూరు/అక్కన్నపేట, జూన్ 28: మద్దూరు తహసీల్దార్‌గా ఇంజమూరి సంజీవ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ వి.అనంతరెడ్డి అక్కన్నపేటకు బదిలీపై వెళ్లగా అక్కన్నపేటలో పనిచేసిన ఇంజమూరి సంజీవ్‌కుమార్ మద్దూరుకు వచ్చారు. ఈ సందర్భంగా అనంతరెడ్డికి వీడ్కోలు పలుకుతూ సంజీవ్‌కుమార్‌కు స్వాగతం పలికి ఇరువురిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, ఆర్ఐ రమేష్, ఏఎస్‌వో మహేందర్‌తో పాటు వీఆర్ఏలు ఉన్నారు. అక్కన్నపేట తహసీల్దార్‌గా ఉట్కూరి అనంతరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

'వేతనాలను వెంటనే చెల్లించాలి'

కుకునూరుపల్లి, జూన్ 28: గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని కుకునూరుపల్లి మండల గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు బోగి సాయికుమార్ డిమాండ్ చేశారు. 8 నెలలుగా తమకు వేతనాలు రావడంలేదని, అప్పులు తీసుకువచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆయన వాపోయారు. తమకు వచ్చే అరకొర వేతనాలను నెలల తరబడి చెల్లించడం లేదని, కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రతి రోజు గ్రామాలను శుభ్రంగా ఉంచడం కోసం ఉదయం నుంచి సాయంకాలం వరకు కష్టపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి తమకు వేతనాలు అందేలా చూడాలని ఆయన కోరారు.

నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు



నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

చేర్యాల, జూన్ 28: చేర్యాల, కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని పలు గ్రామాల్లో అనుమానిత ప్రదేశాల్లో పోలీసులు శుక్రవారం నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాల బ్లాక్‌స్పాట్లు గుర్తించి తనిఖీలు చేశామన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

మద్దూరు, జూన్ 28: మద్దూరు ఉమ్మడి మండలంలోని రెడ్యానాయక్ తండా గ్రామపంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీవో ఎస్. రామ్మోహన్ శుక్రవారం తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడారు. ఫిబ్రవరి నుంచి విధులకు హాజరు కాకపోవడంతో గత ఎంపీడీవో డీపీవోకు ఫిర్యాదు చేశారని తెలిపారు. విధులకు గైర్హాజర్ అయిన సెక్రటరీ భూక్య మధును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకే ప్రత్యేక రాష్ట్రం

● పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు,

ఎంపీ అమరీందర్‌సింగ్ రాజాజీ వారింగ్

సిద్దిపేట టౌన్, జూన్28: రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకే ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అమరీందర్‌సింగ్ రాజాజీ వారింగ్ పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ పంజాబ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అమరీందర్‌సింగ్ రాజాజీ వారింగ్‌ను శుక్రవారం పంజాబ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంజాబ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అమరీందర్‌సింగ్ రాజాజీ వారింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు 10 ఏళ్ల తర్వాత ప్రజలు పట్టం కట్టారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కాంగ్రెస్‌తోనే జరుగుతుందన్నారు. పూజల హరికృష్ణ అమరీందర్‌సింగ్ రాజాజీ వారింగ్‌ను శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో రాజాజీ వారింగ్‌తో కలిసి యూత్ కాంగ్రెస్‌లో చాలా సంవత్సరాలు పనిచేసినట్లు, ఆయన ఎంపీగా గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువజన కాంగ్రెస్ నుంచి పీసీసీ అధ్యక్షుడిగా, లోకసభ సభ్యుడిగా ఎన్నిక కావడం చాలా గర్వ కారణంగా ఉందని చెప్పారు.

నిరుపేదలకు అండగా ప్రభుత్వం



తొగుట: ఎల్ఓసీ అందజేస్తున్న లతా నరేందర్‌రెడ్డి

తొగుట/ చేర్యాల, జూన్ 28: నిరుపేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని తొగుట ఎంపీపీ లతా నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోదండ రేణుక ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి రూ. 2లక్షల 50వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం నిమ్స్ ఆస్పత్రిలో బాధితురాలికి ఎంపీపీ లతా నరేందర్‌రెడ్డి ఎల్ఓసీని అందజేశారు. ఆమెవెంట కాంగ్రెస్ దుబ్బాక కో ఆర్డినేటర్ చెరుకు విజయ్‌రెడ్డి (అమర్), జప్తిలింగారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, ఎల్లం, ఆంజనేయులు, కుమార్ తదితరులు ఉన్నారు. కొమురవెల్లి మండలం ఐనాపూర్‌కు చెందిన శ్రీరాముల యాదగిరి తనయుడు శ్రీరాముల విజేందర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ విషయాన్ని మాజీ సర్పంచు చెరుకు రమణారెడ్డి ద్వారా తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చొరవ చూపి రూ.80వేలు ఎల్‌వోసీ మంజూరు చేయించగా, శుక్రవారం ఎల్‌వోసీ ప్రతిని యాదగిరికి అప్పగించారు. ఆయనవెంట తదితరులు ఉన్నారు.

అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది

● ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లయ్య

నారాయణరావుపేట, జూన్28: అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసంచేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోనాయ్యగారి ఎల్లయ్య మండిపడ్డారు. మండల కేంద్రంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తామని, కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామని, క్వింటాల్ వడ్లకు500ల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడు నెలల గడుస్తున్నా ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేయడంలేదని, పారిశుద్య కార్మికులు వేతనాలు రాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల సారథ్యంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కేంబాల ఎల్లారెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, ఎంపీటీసీలు ఆకుల హరీశ్, భానుచందర్, నాయకులు రఘుపతిరెడ్డి, పోదిల కిషన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

● జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్



ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న పుట్ల శ్రీనివాస్

వర్గల్, జూన్ 28: సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి మాట్లాడారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమూనాలు సేకరించి అందుకు కావాల్సిన చికిత్స చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, మండల వైద్యాధికారి హరిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెద్దతండాకు ఆర్టీసీ బస్సు

అక్కన్నపేట, జూన్ 28: అక్కన్నపేట మండలం పెద్ద తండాకు శుక్రవారం నుంచి ఆర్టీసీ బస్సును డిపో మేనేజర్ ప్రారంభించారు. మొట్టమొదటిసారిగా ఆర్టీసీ బస్సు పెద్ద తండాకు రాగానే తండావాసులు సంతోషం వ్యక్తం చేస్తూ కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్ద తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేయడంతో స్పందించిన మంత్రి బస్ సౌకర్యం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు


షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభమయ్యేనా?

● రాజకీయ ప్రమేయంతో వాయిదా

చేర్యాల, జూన్ 28: చేర్యాల వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో యార్డు ఆవరణలో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకుంటుదా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ యార్డుకు శాశ్వత ఆదాయం సమకూర్చాలన్న సంకల్పంతో గత కమిటీ 20 దుకాణాల నిర్మాణానికి సంకల్పించింది. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చొరవతో సుమారు రూ.1.50కోట్లు మంజూరయ్యాయి. తద్వారా 6 ఏప్రిల్ 2022న శంకుస్థాపన చేయడంతో పనులను ప్రారంభించారు.

పనులు పూర్తైనా ప్రారంభం కాలేదు

కొన్నినెలలక్రితం కాంప్లెక్స్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేశారు. కానీ గత డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు తలకిందులవడంతో షాపింగ్ కాంప్లెక్స్‌కూ రాజకీయ గ్రహణం పట్టుకుంది. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు తేదీ ఖరారు చేసినప్పటికీ, అధికారులు అర్ధాంతరంగా నిలిపివేశారు. పట్టణం రోజు రోజుకూ విస్తరించడం, మార్కెట్‌యార్డుకు సమీపంలోనే తహసీల్, ఎంపీఐ, ఎంపీడీవో, ఐకేపీ కార్యాలయాలు, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ భవనం ఉండటం, అంగడి బజారులోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేయడం, పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనులతో పలువురు దుకాణాలు కోల్పోవడంతో పాటు మున్సిఫ్ కోర్టు మంజూరు కావడం వల్ల చిరు వ్యాపారులు, కార్యాలయాల ఏర్పాటు కోసం మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్స్‌పై ఆశలు పెట్టుకున్నారు. తద్వారా ఆయా దుకాణాలకు డిమాండ్ పెరిగినప్పటికీ, రాజకీయ క్రీడలో ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఉసూరుమంటున్నారు. కొన్నిరోజులక్రితం పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎవరూ పట్టించుకోవడంలేదు. రాజకీయ వైరుధ్యాలున్నా ప్రజలకు ఉపయోగపడడంతో పాటు మార్కెట్‌యార్డుకు ఆదాయం సమకూర్చే విషయమై ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు నిర్లక్ష్యం వహిస్తుండటంతో షాపులు వృథాగా మారాయి. త్వరితగతిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురాలని ప్రజలు, చిరువ్యాపారులు కోరుతున్నారు.



ప్రారంభానికి నోచుకోని కాంప్లెక్స్‌లోని దుకాణాలు